# ఓ పెళ్ళికథ

రాంపల్లి వసుంధర



పెళ్ళి పందిరి ముందు టాక్సీ ఆగింది.

"పెళ్ళివారు వచ్చేసారు ! మగపెళ్ళివారు వచ్చేసారు !" ఒక్కసారిగ పెళ్ళింట్లో కలకలం !

లోపల పనులు పురమాయిస్తున్న మీనాక్షి హడావుడిగ బయటికి వచ్చింది. అప్పటికే రాఘవ రావు వినయంగ టాక్సీ డోర్ తీసి పట్టుకోగా 'మగపెళ్ళివారు' టాక్సీ దిగారు.

"రండి వదినగారూ! ప్రయాణం కులాసాగా జరిగిందా ?" అంటూ ఎదురెళ్ళి ఆహ్వానించింది మీనాక్షి.

"ఏం ప్రయాణమో ! వళ్ళు హూనం అయిపోయింది ! స్నానానికి వేణ్ణీళ్ళున్నాయా ?" అధికారిలా దర్పంగా ప్రశ్నించిది పెళ్ళికొడుకు తల్లి జగదాంబ.

"స్నానానికి వేణ్ణీళ్ళు, కాఫీ, టిఫిన్ అన్నీ సిద్ధంగా వున్నాయి వదినగారూ !" 'చిత్తం ! సిద్ధం' అన్నట్టుగా జవాబు చెప్పింది మీనాక్షి.

విడిదిగా ఏర్పాటు చేసిన మేడ పైభాగం మీదికి చేరుకొన్నారు మగపెళ్ళి వారంతా !

'ఫలహారాలు పంపమంటారా?' అని అడిగిన నాలుగుసార్లు 'ఇప్పుడే వద్దు', 'తొందర లేదు' అన్న పెళ్ళివారు — "ఇంకా ఎంతాలస్యం ఫలహారాలు పంపడానికి ? త్వరగా పంపమనండి. ప్రయాణంలో అంతా నీర్సపడిపోయారు." అంటూ గొడవ ప్రారంభించారు.

సరిగ్గా మూడో నిముషంలో వుప్మాగిన్నె, ఆకులు పైకి వెళ్ళాయి.

"హుఁ ! ఈ ఆకులేమిటి ? ప్లేటులో పెట్టమను !" పెళ్ళికూతురుకి కాబోయే ఆడపడుచు నీలుగు.

"వున్నంత వరకూ పంపిస్తాను. కావలసిన వాళ్ళు వాటిల్లో తిని, కాస్త మిగతా వాళ్ళు సర్దుకోండి తల్లీ !" ప్రాధేయపడుతూ పళ్ళేల కోసం కబురు పెట్టాడు రాఘవరావు.

"పెళ్ళిలో కాకపోతే ఇంకెప్పుడు చేస్తారు మాకు మర్యాదలు" పెళ్ళికొడుకు, అతని తమ్ముళ్ళు పళ్ళేల్లో తింటూనే సణుక్కోసాగారు.

సింగారం పూర్తిచేసుకు వచ్చిన జగదాంబకి వుప్మా ప్లేటు స్వయంగా అందించింది మీనాక్షి. అటు ఇటు కెలికి, "ఇదేం చేత ? జీడిపప్పు వెయ్యాలని తెలియదూ ?" అని దీర్ఘం తీసింది.

"అయ్యో ! వేయించాను వదినగారు ! లోపలుంటాయి" నమ్రతగా చెప్పింది మీనాక్షి.

"ఏవీ ? నాలుగంటె నాలుగ బద్దలా ? చూడగానే అలా గుప్పెడు బద్దలు కనిపించాలి గానీ !... అబ్బెబ్బె ! ఏదో మొక్కుబడిలాగ..."

ఈలోగా మరికాస్త 'తినండి' అంటూ మీనాక్షి మరో రెండుసార్లు వెయ్యడం, జగదాంబ తినడం అయిపోయింది.

అందిస్తోన్న గ్లాసు అందుకోకుండానే "ఏమిటి ? నెస్సేనా ?" స్టైల్‌గా అడిగాడు పెళ్ళికొడుకు తమ్ముడు. కాసేపు అయోమయంగా చూసి, "నెస్‌కాఫీ కాదుగానీ బాబూ ! దగ్గరుండి చేయించి మరీ తెచ్చాను కాఫీపొడి. చాలా బావుంటుంది..." ఇంకా ఏమో చెప్పబోతూండ గానే,

"అమ్మా ! 'నెస్' కాదుటే !" గారంగా అన్నాడు.

"ఈ రోజుల్లో అంతా నెస్సుకాఫీలేగా తాగేదీ ! ఆమాత్రం తెలియదూ ?" దీర్ఘం తీసింది జగదాంబ.

"అమ్మా ! పొరబాటయింది. కాఫీ కలిపేసారు కాబట్టి ప్రస్తుతానికి తాగేయండి. ఒక్క అరగంటలో బజారు పంపించి, డబ్బాలు తెప్పించి కలిపి మళ్ళా పంపిస్తాను కాఫీలు. ఏం తల్లీ !" ప్రాధేయపడ్డాడు రాఘవరావు.

"ఏమిటీ ? ఇంకా బజారు పంపాలా ? బాగుంది ? మగపెళ్ళివారికి కూడా అన్నీ అందరితోబాటు ఇస్తారా ? ఆమాత్రం ప్రత్యేకత చూపించాలని తెలియదూ ?"

గంట తర్వాత మగపెళ్ళివారంతా నెస్‌కాఫీలు తాగేరన్న మాట వినేదాకా మనసు కుదుటపడ లేదు మీనాక్షి, రాఘవరావులకి.

"వంటలేం చేయిస్తున్నారు ?" ఠీవిగా అడిగింది పెళ్ళికొడుకు పినతల్లి.

"పప్పులో దోసకాయలు వేయమన్నాను, పుల్లికారం పెట్టి వంకాయ ఆవ పెట్టి పనస పొట్టు కూర, గుమ్మడికాయ పులుసు, రసం, వడియాలు, అప్పడాలు, ఆవకాయ అదీ వూర గాయలన్నీ వున్నాయనుకోండి. పెళ్లి అయ్యాక చెయ్యరిట కదా బూరెలు. అందుకని బూర్లు, పులిహోర రేపు చేయిస్తాం ! ఆ వేళ మిఠాయి, బజ్జీలు చేయిస్తున్నాము భోజనంలోకి."

ఒక పని చేయండి ! మావాళ్లు వంకాయ తినరు, అది మానేసి ఇప్పుడు బజార్లో కాలీ ఫ్లవర్సు వస్తున్నాయి ! అవి తెప్పించి బంగాళా దుంపలు, బీన్సు, పచ్చి బఠానీలు కలిపి కొబ్బరి వేసి వొండుతే చక్కగా వుంటుంది. దర్జాగా కూడా వుంటుంది. లడ్డూలు అలా వుంచి, సేమియా పాయసం చెయ్యండి. తొందరగా అవుతుంది. మొన్నో పెళ్లిలో చూసాను సేమియా పాయసం చేసి గాజు గ్లాసుల్లో పోసి విస్తరి

పక్కన పెడితే ఎంత నిండుగా వుందనుకున్నారూ ? ... ''

అయోమయంగా వింటోంది మీనాక్షి

''పైన ఫేనుందా ? కాస్సేపు నిద్రపోవాలి. బడలికగా వుంది; ఆపసోపాలు పడుతూ ఆవిడ పైకెళ్లిపోయింది.

అప్పుడే అటు వచ్చిన రాఘవరావు, ''విన్నావా ? మీనాక్షీ ! వాళ్ల స్నాతకానికి కూడా అన్నీ మనమే ఏర్పాటు చెయ్యాలిట ! అన్నాడు.

''ముందు అనుకోలేదు కదా ! ఇప్పుడెలా ఏర్పాటు చేస్తాం ? '' తెల్లబోతూ అడిగింది మీనాక్షి.

''ఎవరి పెళ్లిలోనో ఎవరో అలా చేసారుట ! అందుకని ఇపుడు వీళ్లు కూడా అలానే చెయ్యాలనుకుంటున్నారుట ! ఏం చెప్పనూ ? '' వ్యధగా అన్నాడు.

''ఇప్పుడు వనం చేయిస్తున్న వంటల్లో కొన్ని మార్పులు చేసి వెళ్లారు'' నిట్టూరుస్తూ అంది.

''ఫర్వాలేదు. చెప్పు. ఎలాగోలాగ సర్దుదాం! ఇంతవరకు వచ్చాక ఏం చేస్తాం ? వాళ్లేది కావాలంటె అది జరిపించాల్సిందే ! తప్పదు'' విషయం చెప్పింది మీనాక్షి.

''తెప్పిద్దాంలె ! నువ్వు ఖంగారుపడకు''

''ఏం తెప్పిస్తారు ? బజారు నుంచి కూరలు, పళ్లు అయితే తెప్పించవచ్చు ! ముందుగా ఏర్పాటు చేసుకోకుండా అన్ని పాలెలా దొరుకుతాయి ?

''అదీ నిజమే ! సరే ! నే చెప్తాలె ! రాత్రికి చేయిద్దాం ! మిగిలినవి తెప్పిస్తాను. అవి చేయించు ! లే ! లేచి, పనులెందాకా వచ్చాయో చూడు ! అక్కడ స్నాతకానికి ఏం కావాలో అడుగు'' భార్యకి ధైర్యాన్నిచ్చి లేపుతూంటే, సరిగ్గా అపుడే వచ్చిందో ముసలావిడ.

''తీరుబడిగా భార్యాభర్తలిద్దరూ కూర్చుని కబుర్లాడుకుంటున్నారా ? అవతల వాళ్ళు పిలుస్తూంటేనూ ... ''

''వస్తున్నా మామ్మగారూ !'' అంటూ, ''మీరు వెంటనే బజారుకి పంపండి'' అని భర్తని హెచ్చరించి మరీ వెళ్ళింది మీనాక్షి.

వియ్యపురాలు ఎదురై ''బ్రాహ్మ వొస్తున్నాడా ?'' అని అడిగింది.

''ఆఁ ఇందాకే కబురెట్టారు. వస్తూ వుంటారు ఈపాటికి.''

''ఈలోపున మాకు పసుపు, కుంకం, బియ్యం, పళ్ళు ... '' ఆవిడ లిస్టు చదువుతూంటే,

''ఆ కాయితం ఇలా ఇవ్వండి ! అన్నీ క్షణంలో పంపిస్తాను'' అని వియ్యపురాలి చేతిలో చీటీ తీసుకుంది మీనాక్షి.

పెళ్ళికూతురు మేనత్త రాజేశ్వరి తెచ్చిన సామాన్లు చూసి, ''మరి కాసిని తమలపాకులు,

# ఓ పెళ్లి కథ

అరటిపళ్ళు పంపించండి'' అంది జగదాంబ.

''అలాగే'' అని, పళ్ళెంనిండా ఆకులు, వక్కలు, పళ్ళుపెట్టి మళ్ళీ అందించింది రాజేశ్వరి.

స్నాతకం మొదలెట్టిన లగాయతు ''అది చాల్లేదు. ఇవి చాల్లేదు'' అంటూ ఒకటికి నాలుగుసార్లు ఏదో ఒకటి పట్టుకు వెళ్తూనే వున్నారు మగపెళ్ళివారి తాలూకువాళ్ళు.

పెళ్ళికి తెచ్చిన సామాన్లు సగం అయ్యేటప్పటికి స్నాతకం పూర్తయింది. స్నాతకం మధ్యలోనే ఓసారి వంటలని పర్యవేక్షించింది మీనాక్షి.

''ఇదిగో అమ్మా! అంతా అయిపోయినట్టే! వడ్డనలు మొదలుపెట్టవచ్చు'' అన్నారు వంటవాళ్ళు. ముందు అనుకున్నట్లుగా అయితే అంతా అయిపోయినట్టేగాని, ఆ కాలీఫ్లవర్సు కూర మాత్రం మిగిలిపోయిందిప్పుడు జరిగిన మార్పుల వల్ల.

''అన్నట్టు ప్రొద్దుటనగా, బజారు వెళ్ళిన మనుష్యుల జాడేలేదు. ఇంకా రారేం చెప్మా ?'' అనుకుని కంగారు పడ్తూంటే మేనల్లుడు ఎదురుపడ్డాడు పెద్ద బుట్టతో

''హమయ్య ! ఏరా ! ఇంతసేపయింది ? విశ్వం ఏడీ ?'' అంది స్థిమితపడ్డ మనసుతో.

''ముందు ఆపిల్సు తీసుకుని నన్ను వెళ్లమన్నాడత్తయ్యా !...''

''ఇప్పుడు ఆపిల్స్ ఎవరికి ?''

## వంటపుస్తకాల రాణి !

పశ్చిమ జర్మనీ పుస్తక ప్రపంచంలో శ్రీమతి రోస్వితాహైన్‌కు ఒక ప్రత్యేక స్థానమున్నది. ఆమె యింతవరకు వంటల గురించి 399 పుస్తకాలు వ్రాశారు. ఆమె వ్రాసిన 400వ పుస్తకం త్వరలో వెలువడ నున్నది. ఆమె వ్రాసిన పుస్తకాలు అన్నీ కలసి 30 కోట్ల ప్రతులు అమ్ముడు పోయాయి ! వాటిలో 300 పుస్తకాలు పునర్ముద్రణలను పొందుతున్నాయి. వంటల పుస్తకాలు వంటింటి సామ్రాజ్యంలో విప్లవాలను రేకెత్తించడానికి కాదని ఆమె అభిప్రాయం. అందువలన, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆమె పుస్తకాలను రాశారు. సమీకృతాహారం ఆరోగ్యకరమైన వంటల గురించి కొన్ని పుస్తకాలు వ్రాశారు. మూత్రపిండాల వ్యాధివలన, గుండెజబ్బుల వలన బాధ పడుతున్న వారికోసం ప్రత్యేకంగా కొన్ని వంటల పుస్తకాలను ఆమె రాశారు.

''మగ పెళ్ళివారికి భోజనం చెయ్యగానే ఆపిల్స్ తినడం అలవాటుట.'' మార్కెట్లో కాలీ ఫ్లవర్స్ లేవు. అయిపోయాయి. ఇంకెక్కడన్నా దొరుకుతాయేమో చూస్తాను. ముందు నువ్వెళ్ళిపో ! మళ్ళీ వీటికి ఆలశ్యం అవుతుంది. అని నన్ను పంపించేశాడు విశ్వం !'' మేనల్లుడి మాటలకి గుండెల్లో రాయిపడింది మీనాక్షికి. ఇంతలో ఎవరో వచ్చి, 'మగ పెళ్ళివారి బంధువులొచ్చారు. టిఫిన్లు, కాఫీలు పంపించమంటున్నారు' అన్నారు.

అప్పటికే పన్నెండయింది. ఇప్పుడు మళ్ళీ టిఫెన్లా ? అపుడె రెండుసార్లు ఉప్మా, నాలుగు సార్లు కాఫీలు చేయించారు. 'సరే? తప్పేదేముంది ?' అని మీనాక్షి వంటవాళ్ళకి పురమాయించింది.

''ఇంకేం ఆలస్యం ? వాళ్ళని భోజనాలకి పిలుద్దాం రా !'' అన్నాడు రాఘవరావు.

''కాలీ ఫ్లవర్సుకని పంపించిన అబ్బాయి ఇంకా రాలేదు. ఏం చేద్దాం ?''

''ఇప్పుడె ఆ కూర కావాలంటే మరి కాసేపు ఆగుతారో లేక వద్దని వచ్చేస్తారో వాళ్ళనే అడుగుదాం పద!'' అన్నాడు రాఘవరావు ఆడబడుచుని, తోడికోడల్ని వెంట తీసుకుని, కుంకంబరిణతో అనుసరించింది మీనాక్షి.

ముందు గదిలో వియ్యంకుడు కనిపించాడు. ''బావగారూ ! మీ పనంతా అయినట్లేనా ? ఇక భోజనానికి లేస్తారా ?'' అంటూ మొదట రాఘవరావు కదిపాడు.

''ఏమేవ్ ! భోజనాలకి ఆలస్యం వుందా మీకు ?'' లోపలికి వినిపించేలా కేక పెట్టాడు వియ్యంకుడు.

''మాకేం ఆలస్యం లేదు.''

మర్యాదకోసం వియ్యంకుడితో చెప్పాడు రాఘవరావు, ''వుదయం మీ ఆడవాళ్ళు సేమియా పాయసం, కాలీ ఫ్లవర్సు కూర చేయించమని చెప్పారుట ! కాలీఫ్లవర్స్ ఇంతవరకు రాలేదు. పాలు ముందుగా ఏర్పాటు చేసుకుంటేనే గాని దొరకవు. రాత్రికి చేయిస్తాము''...

''అలాగే లెండి !...'' భర్త మాటలు పూర్తి కాకుండానే అప్పటిదాకా తలుపు వెనకాల నుంచుని వింటూన్న జగదాంబ ఆడ పులిలా ముందుకు వచ్చింది.

''ఏమిటి మేం చెప్పిన దాంట్లో ఒక్కటే చేయించలేదు. కాని మేము భోజనాలకి రావాలా ? మేం రాం '' ఖచ్చితంగా చెప్పింది.

మీనాక్షి ముందుకు వచ్చి, ''అలా అనకండొదినగారు ! దొరక్కగాని, చేయించడానికి మాకేమి అభ్యంతరం వుంటుంది చెప్పండి ? వాటికోసమే కుర్రాడు ఇంకా ఇల్లు చేరకుండా ఈ ఎండలో ఎక్కడెక్కడో తిరుగుతున్నాడు. మీరు కాస్త పరిస్థితి అర్థం చేసుకుని దయ చూపాలి ...''

''చాల్లేవమ్మా ! మేమేమన్నా బంగారం

తింటామన్నామా ? వెండి ఆకుల్లో పెట్ట మన్నామా ? బజార్లో దొరికే వస్తువుకు ... కనీసం పెళ్ళిలో అయినా... అందునా మగపెళ్ళి వారు స్వయంగా కోరిన మీదట పీనాసితనం చూపెట్టకూడదు !''

''అలా అనకండొదినగారు ! అసలు దేనికీ డబ్బు గురించి ఆలోచించడం లేదు. వేళమించి పోయి బజార్లో సరుకు దొరక్కగాని, అక్కడికీ ఆపిల్ పళ్ళ ధర మీకు తెలిసే వుంటుంది. అయినా లక్షణం చెప్పించాం ...''

''ఎవరికోసం ? మీ మర్యాద మీరు కాపాడు కోవాలిగాని'', వాళ్ళిద్దర్ని అలా వదలి రాఘవరావు పెళ్ళికొడుకుని పట్టుకున్నాడు. ''బాబూ ! నువ్వయినా చెప్పు మా పొరబాటు ఎంతవుందో?''

''నాదేం వుందండీ ! మా అమ్మకి నచ్చ చెప్పండి'' తెలివిగా తప్పించుకున్నాడు.

గంటన్నర బతిమాలి 'ఇవి చేతులు కావు' అని చేతులే పట్టుకుని నచ్చచెప్పి వప్పించేసరికి కల్ప్రాణం [తోక లేదు కనుక] కాలి వేళ్ళల్లోకి వచ్చింది. జరిగిన పొరబాటుకి పరిహారంగా వియ్యపురాలికి అదనంగా మరో పట్టుచీర లంచంగా అనుకున్నా సరే!] పెట్టేలా ఒప్పందం జరిగి మగపెళ్ళివారంతా భోజనాలకి తరలి వచ్చారు !

మీనాక్షి, రాఘవరావు చెరో రెండు లీటర్ల మంచినీళ్ళు త్రాగి వడ్డన కార్యక్రమాల్లోకి దిగారు !

వాళ్ళు వీళ్ళు కలిపి ఐదొందలు పైనే అయ్యారు ! ''మా వైపు రెండొందల మంది వస్తామని చెప్పి మూడొందల దాకా వచ్చారు మగపెళ్ళివారు !'' ముందే జాగ్రత్తపడి మాట దక్కించుకున్నారు రాఘవరావు దంపతులు.

ఎంగిలి విస్తళ్ళు తీస్తూంటే అటుగా వచ్చిన రాఘవరావు చూసి ఆశ్చర్యపోయాడు. మగపెళ్ళివారు కూర్చున్న పంక్తిలో ప్రతి విస్తరి కిందా నాలుగు, ఐదు, ఆరు చొప్పున లడ్డూలు, బజ్జీలు, కూరలు కళ్ళు తిరిగినంత పనయింది రాఘవరావుకి. ఇంతలో మీనాక్షి వచ్చి, 'చూసారా వాళ్ళపని ... '' అంది.

''ఏమిటీ ?''

''రెండు రోజులకి సరిపడా కొబ్బరికాయలు, అరటిపళ్ళ గెలలు, నాలుగు బుట్టలు తమల పాకులు తెప్పించి పెడితే ఒక్క ఆకుగాని, ఒక్క పండుగాని మిగలలేదు.''

''ఏమయ్యాయి ?'' ఆశ్చర్యంగా అడిగాడు.

''ఏమవుతాయి ? పిల్లెత్తుకు పోతుందా ? స్నాతకం మొదలుపెట్టిన లగాయితు 'ఇవి చాలవు అవి చాలవు' అంటూ అడిగినవాళ్ళు అడిగినట్లు న్నారు. ప్రాణం విసుగెత్తి, 'ఇదిగో అన్నీ ఇక్కడే వున్నాయి. మీక్కావలసినన్ని పట్టు కెళ్ళండి' అన్నాను. ఇప్పుడు భోజనాలు అయ్యాక వాళ్ళకి తాంబూలాలివ్వాలని మా చెల్లాయి వచ్చి, అక్కడ ఆకులు, పళ్ళు లేవంటే వెళ్ళి చూస్తే ఇదీ సంగతి ! ముందెవరినైనా పంపించి తెప్పించండి.''

''అలాగే'' అన్నాడు రాఘవరావు నీర్సంగా.

మధ్యాహ్నం ఫలహారాలప్పుడు లడ్డూలు వద్దంటే, అప్పటికప్పుడు మైసూర్ పాక్ చేయించి పంపించారు! మనిషికో రకం (,) కాఫీ, టీ, బోర్నవిటా. ఇక పిల్లల సంగతి చెప్ప నక్కరలేదు. ఈ తతంగం పూర్తయ్యేసరికి రాత్రి పెళ్ళికి హడావుడి మొదలయ్యింది.

రాత్రి పదకొండు గంటలకి ముహూర్తం! పెళ్ళికూతురుకి, పెళ్ళికొడుక్కి మంగళస్నానాలు చేయించారు. పెళ్ళికూతుర్ని 'గౌరీ పూజకి' కూర్చోపెట్టారు.

అప్పటికి పుదయం కాలీఫ్లవర్సుకి వెళ్ళిన మనిషి వచ్చాడు. తిండీ తిప్పలు లేకుండా తిరిగాడేమో వడలిన తోటకూర కాడలా వేలాడి పోతున్నాడు. తల్లితో 'దొరకలేదు' అనే మాట చెప్పి, మజ్జిగ తేట తాగి, స్టోర్‌రూంలో మంచం మీదపడ్డాడు.

ఈసారి మీనాక్షికి గుండెల్లోంచి రైళ్ళు పరిగెడుతున్నట్టుగా వుంది. కన్నకొడుకు పెళ్ళింట్లో భోజనం అన్నా చెయ్యకుండా, ఎండలో తిరిగి తిరిగి వచ్చి అలా పడిపోవడం చూసి గుండె కలుక్కుమన్నా కొడుక్కి వుపచారాలకన్నా ముఖ్యమైన పనిలా ఈ విషయం భర్తతో చెప్ప డానికి వెళ్లిపోయింది.

చాలా కష్టంమీద సంపాదించిన పాలలో అందరికీ సరిపడా పాయసం కాదు. ఓ వంద మందికి సరిపోవచ్చునేమో ! రాత్రికి మాట దక్కేలా లేదు. 'ఎలా ? ఏం చెయ్యాలా ?' అని సతమతమవుతున్న రాఘవరావు భార్య తెచ్చిన కబురుతో హతాశుడయ్యాడు. భార్యా భర్తలిద్దరికీ మెదడు మొద్దుబారి పోయింది. బాహ్య ప్రపంచం అంతా మర్చిపోయి కళ్ళక పాల సముద్రాలు, కాలీ ఫ్లవర్స్ తోటలూ కనిపి స్తూంటే, 'అవి ఎలా సంపాదించాలా ?' అవి కాసేపు, కాని పక్షంలో వియ్యాల వారి నెలా సమాధానపరచాలా ?' అని కొంతసేపు, ఆలోచిస్తూ వుండిపోయారు.

వాళ్ళిద్దరూ అలా వుండగానే. రాత్రి ఏడు గంటల వేళ మగ పెళ్ళివారు తాలూకు కొంద రాడవాళ్ళు, ''చిన్న పిల్లలకు అన్నాలు పెట్టేయండి. నిద్రపోతారు'' అంటూ రావడం జరిగింది.

రాత్రి భోజనం కూడా కాలీ ఫ్లవర్స్ వండలేదని, పాయసం చెయ్యలేదనేవార్త క్షణంలో వియ్యాలవారిని చేరుకుంది. జగదాంబ స్వయంగా వచ్చి చూసింది; కాలీఫ్లవర్సు లేవు. నిద్ర పోతూన్న విశ్వాన్ని చూసింది.

పెళ్ళి మంటపం వద్ద ఏదో అమర్చుతూన్న మీనాక్షి వద్ద కెళ్ళింది;

''రాత్రికి కాలీ ఫ్లవర్సు చేయిస్తామని మాట ఇచ్చారుగా ! ఎందుకు చేయించలేదు ?'' హూంకరించింది.

''దొరక లేదొదినగారు !'' చేతులు నలువు కుంటూ చెప్పింది మీనాక్షి.

''పాయసం ?'' వివరాలు పూర్తిగా తెల్సు కోవాలన్నట్లు అడిగింది.

''పాలు కొద్దిగానే దొరికాయట ! మీలో ముఖ్యులకి ఓ వందమంది దాకా వడ్డిద్దా...''

''ఏమిటీ ? కొందరికే వడ్డిస్తారా ? ఇదేం మర్యాదా ? ఆడపిల్ల విచ్చుకునే వాళ్ళకింత నిర్లక్ష్యమా ? మగపెళ్ళి వాళ్ళమా? మజాకానా? చూపిస్తా మా తడాఖా ఏమిటో'' అంటూ పెళ్ళి మండపం ముందు నిల్చున చిందులేయ సాగింది.

వాళ్ల వీళ్ల నలుగురూ పోగడ్డారు. వాళ్ల ప్రయత్నాలు ఫలించని కారణం చెప్పి, మన్నించ మని వేడుకున్నారు.

''అవన్నీ వినను పొమ్మంది'' జగదాంబ.

''మీ కాళ్ళ పట్టుకుంటాం'' అన్నారు.

''వీల్లేదు కాలీఫ్లవర్సే వ్రటండి'' అంది.

ఆడపిల్ల వైపు వచ్చిన బంధువులంతా మగ పెళ్లి వారికి, వారి బంధువులకి నచ్చచెప్ప డానికి నానా తంటాలూ పడుతున్నారు.


''ఈ పూట కాలీఫ్లవర్సు కూర, పాయసం లేందే మేము భోజనాలు చెయ్యంగాక చెయ్యమని'' డిక్లేర్ చేసింది జగదాంబ.

''దొరకని వాటికి మేమేం చెయ్యం ? '' అని తల బాదుకున్నారు.

ఈ గలాభాకి విశ్వం మెలకువ వచ్చి, లేచి తూలుతూ వచ్చాడు. పరిస్థితి అర్థం అయ్యింది. వళ్లు తెలియని కోపంతో ''ఏమిటండీ'' వెధవ కాలీఫ్లవర్సు కోసం ఇంత రాద్ధాంతమా ?

## చర్మ బ్యాంకు

పశ్చిమ జర్మనీలోని లుడ్విక్‌షఫెన్‌లో ఎంప్లాయర్స్ లయబిలిటీ ఇన్సూరెన్సు అసోసియేషనువారు ఒక చర్మ బ్యాంకును నిర్వహిస్తున్నారు. కాల్పుల గాయాలతో బాధపడుతున్న రోగులకు ఇక్కడ చికిత్స చేస్తారు. దాతలు ఇచ్చిన చర్మాన్ని 197 డిగ్రీల సెల్సియస్‌వద్ద నత్రజని ద్రవములో నిల్వయుంచుతారు. ఈ పద్ధతిలో చర్మాన్ని ఎంత కాలమైనా సురక్షితంగా భద్రపరచ డానికి వీలవుతుంది. చావు బతుకుల మధ్య ఉన్న రోగులకు చర్మ మార్పిడి చికిత్సలు జరుపుతారు. ఇతర రకాల గాయాలకు చికిత్స చేయటానికికూడా కొన్ని ప్రత్యేక విభాగాలను నిర్వహిస్తున్నారు. ఐరోపాలో ఉన్న ఒకే ఒక చర్మ బ్యాంకు ఇది కావటం ఒక విశేషం.




కావాలంటె మా చెల్లాయి సారెతో బాటు ఓ లారీడు కాళీఫ్లవర్సు కూడా పంపిస్తాంలెండి!'' అన్నాడు.

అంతె ! కొంప మునిగింది !

''ఆడ పెళ్లివారికి ఇంత పొగరా ? ఈ పళంగా ''మా అబ్బాయి తాళి కట్టడు పొండి'' అంటె తెలుస్తుంది.'' అంటూ జగదాంబ ఓ బాంబు విసిరింది.

విస్తుపోయారు పిల్లవైపు వారు.

'తిక్క కుదిరిందా ? ' అన్నట్లు చూస్తున్నారు మగ పెళ్లివారు. మొదట విశ్వాన్ని మందలించారు. తర్వాత నిజంగానే జగదాంబ కాళ్లు పట్టుకొనే ప్రయత్నం చేయబోతూండగా,

''ఆగండి నాన్నా! ... అమ్మా! నువ్వా తప్పుకో ! '' అంటూ వచ్చింది పెళ్లికూతురయిన విజయ.

అందరూ వింతగా చూస్తూండగా, ''జగదాంబగారు! మీ అబ్బాయి కడ్తానన్నా ఆ తాళి 'నేను కట్టించుకోను' అని చెప్పడానికే వచ్చాను'' అంది.

విలువు గుడ్లు పడ్డాయి జగదాంబకి.

''నీకేం మతి పోయిందా ? నువ్వెందుకు వచ్చావు ? '' అని తల్లీ తండ్రీ కోప్పడుతున్నా పట్టించుకోకుండా, ''ఏ బాధా లేకుండా వుండడానికి నేను మనిషినా ? బొమ్మనా ? వుదయం నుండి అంతా గమనిస్తూనే ఇప్పటిదాకా వూరుకోడం నా బుద్ధితక్కువ.''

''ఏమండీ పెళ్ళికొడుకుగారూ ! మాటా పలుకు లేకుండా వుంటె ఎలా ? పెద్దవాళ్ళేదో ఛాదస్తంగానో, మూర్ఖంగానో ప్రవర్తిస్తూంటె వాళ్ళకి నచ్చచెప్పాల్సింది పోయి వినోదంగా చూస్తున్నారా ? డోంట్ యూ ఫీల్ ఎషేమ్‌డ్ ఆఫ్ యూ ?'' అని విలదీస్తూంటే తెల్లబోయి చూస్తున్న పెళ్ళికొడుకు ముఖం క్షణంలో ఎర్రబడింది. ఆవేశం ఆపుకోలేకపోతోంది విజయ.

''బజారులో వస్తువు నాణ్యం పరీక్షించి నట్లు నన్ను శల్య పరీక్ష చేస్తూంటె ఓర్చుకున్నాను. ప్రభుత్వం వరకట్నం నేరమని, శిక్షార్హమని చాటుతోన్న ఈ రోజుల్లో కూడా కట్నం కోసం సంతలో గొడ్డును బేరం చేస్తున్నట్లు బేరాలాడుతుంటె భరించాను. ఇంకా తృప్తిలేక హిరణ్యాక్ష వరాలు కోరుతున్నారని తెలిసి మౌనం వహించాను. ఎందుకనో తెల్సా ? ఇవన్నీ లేకపోతే ఆడపిల్ల పెళ్ళి కావడం కష్టం. ఎన్నాళ్ళని మా గుండెలమీద బరువుగా వుంటావని ?'' నా తల్లి ప్రాధేయపడ్డంవల్ల.

ఇవన్నీ చాలక బంగారు గుడ్లు పెట్టే బాతులా ప్రతినెలా నావల్ల మంచి ఇన్‌కం అని, 'వుద్యోగం మానేయనవసరంలేదని, వుద్యోగం చెయ్యడమే మీ కిష్టం' అని చెప్పారు. ఇన్నివిధాల లాభం పొందుతూన్నా ఇంకా తృప్తిలేదు మీకు. ప్రతి చిన్న విషయంలోను బాధించి ఆనందించే శాడిస్టులు మీరు.

మీరు ఫలానాది కావాలని కోరడం తప్పు లేదు. అది సాధ్యం కానప్పుడు సర్దుకుపోడానికి ప్రయత్నించాలిగాని ఆఫ్ట్రాల్ మీరు చెప్పిన స్వీటు చెయ్యనందుకు, కూర వండనందుకు 'తాళి కట్టం' అనడం ఎంత హాస్యాస్పదం ?

వుదయంనుండి ఆకు వక్కల దగ్గర్నుంచి భోజనందాకా చెయ్యాలని మీరు నేలపాలు చేసిన నేరానికి మిమ్మల్నెలా శిక్షించాలి ? దేశంలో ఎంతోమంది ఒక్కపూట... ఒక్క ముద్ద దొరక్క నానా బాధలు పడుతూంటె కేవలం మమ్మల్ని... అంటె ఆడపెళ్ళివారిని ఏడిపించడానికో లేక బాధించడానికో అన్నట్టు తేరగా వచ్చాయి కదా అని ఇలా వేస్ట్ చేసినందుకు మీ సంజాయిషీ ఏమిటి ?

సంబంధం కలుపుకోదల్చిన వాళ్ళు అరమరికలు లేకుండా స్నేహభావంతో మెలగాలిగాని...'' ఆవేశాన్ని గుక్కతిప్పుకోడం కోసం ఒక్క క్షణం ఆగింది.

విశ్వానికి నిద్రమత్తు నీర్సంతో సహా ఎగిరిపోయింది. వుషారు కూడా వచ్చేసింది. ''మగపెళ్ళి వారంటె నెత్తిమీద దేవతలా ? లేక ఆకాశాన్నుండి ఊడిపడిన గంధర్వులా ? అబ్బాయి పెళ్ళికి మగపెళ్ళివారయిన మీరు మీ అమ్మాయిల పెళ్ళికి ఆడపెళ్లి వారు కారా ? అప్పుడు మీ పరిస్థితి ఎలా వుంటుందో వూహించలేరా? ఇంత చిన్న విషయానికి అంత రాద్ధాంతం చేసిన మీతో ముందు ముందు మా చెల్లెలు ఎన్ని బాధలు పడాలో ? మూడుముళ్ళు పడకముందే మీ నిజ [విశ్వ] రూపము చూపించిన మీకు కృతజ్ఞులం. మీకు మీ సంబంధానికి ఓ నమస్కారం.''

తీక్షణంగా అంటూన్న విశ్వాన్ని చూసి అయోమయావస్థ నుండి తేరుకున్న రాఘవరావు. ''ఒరే విశ్వం ! బుద్ధి వుందిరా? ఏం మాట్లాడుతున్నావు ? తెలిసి వుండే మాట్లాడుతున్నావా?'' అంటూ కళ్ళు ఎర్రచేసి చేయి ఎత్తబోతూంటె చటుక్కున ఆ చేయి పట్టుకుని ఆపింది విజయ.

''అన్నయ్య నేమీ అనకండి నాన్నా ! నా నిర్ణయం కూడా అదే ! అన్యాయానికి తలవంచడానికి ఆతరం అబలని కాదు నాన్నా ! ఈతరం సబలని ! వ్యక్తిత్వం, మనసు లేనివాడిని నేను పెళ్ళాడలేను. సాంప్రదాయం ముసుగులో ఆడపిల్ల తండ్రిని నిలువు దోపిడి చెయ్యనివాడు, ఆచారం పేరుతో అనుక్షణం నా తల్లి తండ్రులని అవమానించని వాడు తారస పడినపుడు చేసుకుంటాను. పెళ్ళి పేరుతో ''లాటరీలో వచ్చే లక్షల్లా కొంతలమ్సమ్ ఎమౌంట్, స్కూటరు, వుద్యోగస్థురాలయిన భార్య ద్వారా తన ఆర్థిక స్థితి పెరుగుదల''— వీటికోసం కాకుండా కేవలం తనకోసం... జీవితాంతం తన జీవితానికి తోడు—నీడగ వుండే భార్యనే కోరుకునే వాడ్ని మాత్రమే నేను పెళ్ళి చేసుకుంటాను.

ఆడపిల్లకి భర్త ఎంత అవసరమో, ప్రతి మగాడికి భార్యా అవసరం అంత కంటె ఎక్కువే! పెళ్ళి కాదేమోనన్న భయం నాకేమీ లేదు. నువ్వేమీ దిగులుపడకు అమ్మా ! ఈ దేశంలో సంస్కారవంతులు లేకపోలేదు. నిర్భయంగా, ధృడంగా, సూటిగా చెప్తూన్న విజయని చూసి జగదాంబ లాంటి వాళ్ళు కొందరు ముఖం చిట్లించినా, మరెన్నో జతల కళ్ళు అభినందిస్తున్నాయి. ★